మా కలం.. మీ గళం..
# మన గళం
దిన పత్రిక
RNI : APTEL/ 2017/74310

## అనాథ పిల్లల గుర్తింపుపై శిక్షణ



3లో..

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 03 గురువారం 29 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4

## మళ్లీ ఏం జరగబోతోంది.?



మన గళం, న్యూఢిల్లీ : భారతదేశం-పాక్ ఉద్రిక్తతల మధ్య, ముందు జాగ్రత్త చర్యగా పాకిస్తాన్ సరిహద్దులోని రాష్ట్రాల్లో మరోసారి మాక్ డ్రిల్స్‌కు సిద్ధమవుతున్నారు అధికారులు. గురువారం(మే 29) సాయంత్రం మాక్ డ్రిల్ జరగనుంది. గుజరాత్, 2లో..

### మణిపూర్‌లో ప్రభుత్వం
## ఏర్పాటుకు కసరత్తు



మన గళం, ఇంఫాల్: మణిపూర్ లో కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు మొదలైంది. ఎన్.బీరేన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి గత ఫిబ్రవరి 13న రాజీనామా చేయడంతో అక్కడ రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. అప్పట్నించి శాసనసభ సుప్తచేతనావస్థలో ఉంది. ఈ నేపథ్యంలో ఎనిమిది మంది బీజేపీ ఎమ్మెల్యేలతో సహా 10 మందికి పైగా 2లో..

### మహానాడులో ఆకట్టుకున్న ఎన్టీఆర్
# ఏఐ స్పీచ్



- ☐ మహానాడులో ఏఐ రూపంలో ఎన్టీఆర్ ప్రసంగం
- ☐ పార్టీ ఆవిర్భావం, పథకాలపై మాట్లాడిన ఎన్టీఆర్ ఏఐ
- ☐ చంద్రబాబు పాలన, లోకేశ్ సేవలను ప్రశంసించిన ఎన్టీఆర్

మన గళం, కడప : తెలుగుదేశం పార్టీ మహానాడు రెండో రోజు కడపలో ఉత్సాహంగా కొనసాగుతోంది. పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 102వ జయంతిని పురస్కరించుకుని, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సభా ప్రాంగణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికత ద్వారా ఎన్టీఆర్ ప్రసంగించడం సభికులను విశేషంగా ఆకట్టుకుంది.

"మహా వేడుకలా, పసుపుమయమై జరుగుతున్న ఈ మహానాడు పండుగ వేళ 10 కోట్ల తెలుగు తమ్ముళ్లకు, ఆడపడుచులకు, రైతన్నలకు, శ్రమజీవులకు, దేశవిదేశాల్లో తెలుగు కీర్తి పతాకాన్ని రెపరెపలాడిస్తున్న మన బిడ్డలకు,



వివిధ రంగాలలో ప్రతిభ చూపిస్తున్న కళాకారులకు, మేధావులకు, శాస్త్రవేత్తలకు, ముఖ్యంగా నా పసుపు జెండాను గుండెల మీద మోస్తున్న తెలుగుదేశం కార్యకర్తలకు నా హృదయ పూర్వక నమస్సుమాంజలి" అంటూ ఏఐ ఎన్టీఆర్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "సరిగ్గా 43 ఏళ్లు అయ్యింది నా తెలుగువారి కోసం, నా తెలుగువారి ఆత్మగౌరవం నిలపడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించాను అనేకంటే, పుట్టిందని చెప్పడమే సరైంది" అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేసిన పథకాలు, సాధించిన అభివృద్ధి గురించి ఏఐ ఎన్టీఆర్ ప్రస్తావించారు. తాను 2లో..



### కోట్ల రూపాయల
## అప్పులే కారణం

మన గళం డెస్క్ : ఆర్థిక ఇబ్బందులు, పేరుకుపోయిన అప్పుల కారణంగా ఓ కుటుంబంలోని ఏడుగురు వ్యక్తులు ఆత్మహత్యకు పాల్పడిన అత్యంత విషాదకరమైన సంఘటన హర్యానాలోని పంచకులలో చోటుచేసుకుంది. ఈ ఘటన సోమవారం రాత్రి సెక్టార్ 27లో వెలుగుచూసింది. ప్రవీణ్ మిట్టల్ (42) తన 2లో..

### రాజ్యసభకు
## కమల్ హాసన్



మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ప్రముఖ సినీనటుడు, మక్కల్ నీది మయ్యమ్ (ఎంఎన్ఎం) పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లడం దాదాపు ఖరారైంది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు రాజ్యసభ సీటు 2లో..

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన మంచు విష్ణు

మన గళం, న్యూఢిల్లీ : సినీ నటుడు మంచు విష్ణు తనపై 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో నమోదైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కేసును రద్దు చేయాలని కోరుతూ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. 2019 సాధారణ ఎన్నికల సందర్భంగా మంచు విష్ణు ఎన్నికల నియమావళిని ఉల్లంఘిం 2లో..



## నారా లోకేశ్‌ను అభినందించిన చంద్రబాబు

మహానాడు వేదికపై 'ది వాయిస్ ఆఫ్ పీపుల్' పుస్తకావిష్కరణ పాదయాత్ర అనుభవాలతో లోకేశ్ రచన

మన గళం, కడప : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ తన యువగళం పాదయాత్ర అనుభవాలతో 'ది వాయిస్ ఆఫ్ పీపుల్' పేరుతో రూపందించిన కాఫీ టేబుల్ బుక్ ను మహానాడు వేదికపై ఆవిష్కరించారు. ఈ పుస్తకం తొలి ప్రతిని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేశారు. పుస్తకాన్ని ఆసక్తిగా పరిశీలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, యువనేత లోకేశ్ ను అభినందించారు. యువగళం 2లో..





### నడిరోడ్డుపై పట్టపగలు తెనాలి
## పోలీసుల లాఠీఛార్జ్

మన గళం, తెనాలి : బాబూలాల్, చేబ్రోలు జాన్ విక్టర్, డోమా రాకేష్ అనే ముగ్గురు యువకులను వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న చిరంజీవిపై దాడి చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ 27న పోలీసులు అరెస్ట్ చేశారు. అంతే కాకుండా వారిపై పలు కేసులు, రౌడీషీట్లు కూడా జారీ చేశారు. అనంతరం వారిని ఐతానగర్ ప్రాంతానికి తీసుకెళ్లి నడి రోడ్డుపై కూర్చోబెట్టి లాఠీనతో కొట్టారు. 2లో..

### మరోసారి టీడీపీ జాతీయ
## అధ్యక్షుడిగా చంద్రబాబు

- ఇప్పటికే 30 ఏళ్లుగా అదే పదవిలో చంద్రబాబు



మన గళం డెస్క్ : తెలుగుదేశం పార్టీ (టీడీపీ) జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడపలో జరుగుతున్న టీడీపీ మహానాడు రెండో రోజు సమావేశాల్లో ఆయనను పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ అధ్యక్ష పదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు పార్టీ నాయకత్వం ప్రకటించింది. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. కాగా, చంద్రబాబు 1995లో తొలిసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు 2లో..

### బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి
## కిషన్ రెడ్డి వార్నింగ్



మన గళం, హైదరాబాద్ : తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ 2లో..


## కోట్ల రూపాయల అప్పులే కారణం

మొదటిపేజీ తరువాయి జీవితంలో ఎదురైన వరుస ఆర్థిక వైఫల్యాలు, కోట్ల రూపాయల అప్పుల కారణంగా తన కుటుంబంలోని ఆరుగురితో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుల్లో ప్రవీణ్ మిట్టల్ తల్లిదండ్రులు, భార్య, ముగ్గురు పిల్లలు (ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు) ఉన్నారు వివరాల్లోకి వెళితే, హర్యానాలోని హిసార్ జిల్లా బర్వాలా ప్రాంతానికి చెందిన ప్రవీణ్ మిట్టల్ కుటుంబం 2000వ దశకం మధ్యలో పంచకులకు వలస వచ్చింది. ఇక్కడే ఆయన రీనాను వివాహం చేసుకున్నారు. ప్రవీణ్ బంధువులైన అంకిత్ మిట్టల్, సందీప్ అగర్వాల్ తెలిపిన వివరాల ప్రకారం, 2008లో ప్రారంభించిన స్క్రాప్ మెటీరియల్ ప్రాసెసింగ్ యూనిట్‌లో భారీ నష్టాలు రావడంతో ప్రవీణ్ ఆర్థిక కష్టాలు మొదలయ్యాయి. ఎంత ప్రయత్నించినా వ్యాపారాన్ని లాభాల బాట పట్టించలేకపోయారు. చివరికి, సుమారు 12 నుంచి 15 కోట్ల రూపాయల బ్యాంకు రుణాన్ని తిరిగి చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు ఫ్యాక్టరీతో పాటు ఇతర ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన తర్వాత ప్రవీణ్ తన కుటుంబ సభ్యులతో సంబంధాలు తగ్గించుకుని, ఏడెనిమిదేళ్ల పాటు ఎవరికీ అందుబాటులో లేకుండా పోయారు. 2014లో ఆయన డెహ్రాడూన్‌కు మకాం మార్చినట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది.

ఆ తర్వాత కూడా ప్రవీణ్ ఆర్థికంగా నిలదొక్కుకోలేకపోయారు. డెహ్రాడూన్‌లో ప్రారంభించిన టూర్ అండ్ ట్రావెల్ వ్యాపారం కూడా విఫలమైంది. దీంతో ఆయన తీవ్ర నిరాశకు గురైనట్లు తెలుస్తోంది. ఇటీవలే పంచకులకు తిరిగి వచ్చి, మామగారైన రాకేష్ గుప్తాతో కలిసి ఉన్నారు. అయితే, అక్కడ కూడా సఖ్యత కుదరకపోవడంతో సాకేత్రిలోని ఓ అద్దె ఇంటికి మారారు. ఆ తర్వాత ఆయన డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు సమాచారం.

## రాజ్యసభకు కమల్ హాసన్

మొదటిపేజీ తరువాయి కేటాయించారు. ఇందులో భాగంగా కమల్ హాసన్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటిస్తూ డీఎంకే బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. రాజ్యసభలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న 8 స్థానాలకు వచ్చే నెల 19న ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో తమిళనాడు నుంచి 6, అసోం నుంచి 2 స్థానాలు ఉన్నాయి. తమిళనాడులో ఈ స్థాయిలో డీఎంకేకు 134 మంది శాసనసభ్యులు ఉన్న నేపథ్యంలో ఆరు సీట్లలో నాలుగు డీఎంకేకు, మిగిలిన రెండు అన్నాడీఎంకేకు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం డీఎంకే తన నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. వారిలో కమల్ కూడా ఉన్నారు. మిగిలిన ముగ్గురు అభ్యర్థులు.. ప్రస్తుత రాజ్యసభ సభ్యుడు విల్సన్, ప్రఖ్యాత రచయిత సల్మా, ఎస్.ఆర్. శివలింగం. దీంతో కమల్ హాసన్ రాజ్యసభలో అడుగుపెట్టడం ఖాయమేనని చెప్పవచ్చు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో కమల్ హాసన్ తన పార్టీ ఎంఎన్ఎం ద్వారా ఇండియా కూటమికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా డీఎంకే – ఎంఎన్ఎం మధ్య ఒక అంగీకారం జరిగినట్లు తమిళ మీడియా కథనాలు వెల్లడించాయి. కమల్ హాసన్‌కు 'లోక్‌సభకు పోటీ చేయాలా? లేక రాజ్యసభకు వెళ్లాలా?' అనే ఎంపికను డీఎంకే ఇచ్చినట్లు సమాచారం. చివరికి కమల్ రాజ్యసభ వైపు మొగ్గు చూపినట్లు ఆ కథనాల ప్రకారం తెలుస్తోంది.



## మళ్లీ ఏం జరగబోతోంది.?

మొదటిపేజీ తరువాయి పంజాబ్, రాజస్థాన్, జమ్మూ కాశ్మీర్‌లలో మాక్ డ్రిల్‌ల ద్వారా, యుద్ధ పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో స్థానిక పౌరులకు అవగాహన కల్పిస్తారు. అలాగే, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మాక్ డ్రిల్, బ్లాక్ అవుట్, మాల్ తరలింపు వంటి సన్నాహాలను ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు. మాక్ డ్రిల్ అనేది రియల్–టైమ్ అత్యవసర పరిస్థితిని ఎదుర్కోవడానికి పౌరులను సిద్ధం చేయడం. మాక్ డ్రిల్స్ ద్వారా వ్యక్తులు, సంస్థలను అప్రమత్తం చేయనున్నారు. యుద్ధం వంటి పరిస్థితులలో ప్రజలు తమను తాము రక్షించుకోవడానికి, వీలైనంత వరకు తమ భద్రతను జాగ్రత్తగా చూసుకోవడానికి వారి బలహీనతలను మెరుగుపరచుకోవడానికి అనేక ప్రక్రియలను సన్నద్ధం చేస్తారు. యుద్ధ సమయాల్లో శత్రు బాంబర్లు లేదా నిఘా నుండి కీలకమైన మౌలిక సదుపాయాలు, పౌర ప్రాంతాలను దాచడానికి బ్లాక్‌అవుట్‌లు అమలు చేయడం జరుగుతుంది.. అయా నగరాల్లో ఆకాశం చీకటిగా కనిపించేలా అన్ని వీధి దీపాలు, గృహ లైట్లు, వాహనాల హెడ్‌లైట్లు, పబ్లిక్ లైట్లు ఆపివేయడం జరుగుతుంది. కిటికీలకు కాంతి బయటకు రాకుండా నల్ల కాగితం, కర్టెన్లు లేదా షీల్డ్‌లను ఉపయోగిస్తారు. మాక్ డ్రిల్స్ సమయంలో దీనిని సాధన చేస్తారు.

## మణిపూర్‌లో ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు

మొదటిపేజీ తరువాయి ఎమ్మెల్యేలు బుధవారంనాడు రాజ్‌భవన్ చేరుకుని గవర్నర్ అజయ్ కుమార్ భల్లాను కలిసారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు తమ సన్నద్ధత తెలియజేశారు. దీనిపై ఇండిపెండెంట్ ఎమ్మెల్యే సపమ్ నిషికాంత సింగ్ మీడియాతో మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడాలని మెజారిటీ ప్రజలు కోరుతున్నారని, ఆ కారణంగానే తాము గవర్నర్‌ను కలిసామని చెప్పారు. గవర్నర్ సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. త్వరలోనే కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని తాము ఆశిస్తున్నట్టు చెప్పారు. ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన పేపరును గవర్నర్‌కు అందజేశామని, మణిపూర్‌లోని ఎన్డీయే ఎమ్మెల్యేలంతా ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని వివరించారు. ప్రజా మద్దతును కూడా తాము కోరుతున్నామన్నారు. 22 మంది ఎమ్మెల్యేలు సంతకాలు చేశారని, 10 మంది ఎమ్మెల్యేలు గవర్నర్‌ను కలిసారని తెలిపారు.

## సుప్రీంకోర్టును ఆశ్రయించిన మంచు విష్ణు



మొదటిపేజీ తరువాయి చారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది. ఈ ఆరోపణల నుంచి తనను విముక్తుడిని చేయాలని అభ్యర్థిస్తూ మంచు విష్ణు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై ప్రాథమిక విచారణ జరిపింది. అనంతరం, ఈ కేసుకు సంబంధించి ప్రతివాదులుగా ఉన్నవారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణను జులై 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటించింది. ఆ రోజున జరిగే విచారణలో కేసు పూర్తి వివరాలు, సమర్పించిన ఆధారాలు, ప్రతివాదుల వాదనలను న్యాయస్థానం పరిశీలించే అవకాశం ఉంది. సుమారు ఐదేళ్ల క్రితం నాటి ఈ కేసు ఇప్పుడు సుప్రీంకోర్టు వరకు చేరడం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. జూలై 15న జరిగే విచారణ అనంతరం ఈ కేసు భవిష్యత్తుపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## మహానాడులో ఆకట్టుకున్న ఎన్టీఆర్ ఏఐ స్పీచ్

మొదటిపేజీ తరువాయి ప్రారంభించిన పథకాలను గుర్తుచేస్తూ, చంద్రబాబు నాయకత్వంలో రూపుదిద్దుకున్న ప్రస్తుత సంక్షేమ పథకాలపై ప్రశంసలు కురిపించారు. అంతేకాకుండా, "మానవసేవలో పార్టీ కార్యకర్తలు, సామాన్యులకు అండగా ఉంటున్న నా మనవడు లోకేశ్ ను చూస్తుంటే ముచ్చటేస్తోంది. భళా మనవడా.. భళా" అంటూ నారా లోకేశ్ ను అభినందించారు. ఈ ఏఐ ప్రసంగం మహానాడుకు హాజరైన ప్రతినిధులు, కార్యకర్తలను ఎంతగానో ఉత్తేజపరిచింది.

## నారా లోకేశ్‌ను అభినందించిన చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజలలో చైతన్యం తీసుకువచ్చారని, ఆనాటి అనుభవాలను పుస్తక రూపంలో భద్రపరచడం మంచి పరిణామమని ఆయన ప్రశంసించారు. 2023 జనవరి 27న కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి ఆలయం నుంచి నారా లోకేశ్ యువగళం పాదయాత్రను ప్రారంభించారు. మొత్తం 226 రోజుల పాటు సాగిన ఈ యాత్ర, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక కీలక మలుపు తిప్పిందని పలువురు విశ్లేషించారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో, 97 శాసనసభ నియోజకవర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా లోకేశ్ 3,132 కిలోమీటర్లు నడిచారు.

## నడిరోడ్డుపై పట్టపగలు తెనాలి పోలీసుల లాఠీఛార్జ్

మొదటిపేజీ తరువాయి టూ టౌన్ సీఐ రాములు నాయక్, త్రీ టౌన్ సీఐ ఎస్ రమేష్ బాబు నడిరోడ్డు మీద వారిని అరికాళ్లపై లాఠీలతో కొట్టిన వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. యువకులు దెబ్బలకు తాళలేక కాళ్లు ముడుచుకోగా.. సీఐ రాముల నాయక్ బూటు కాళ్లతో తొక్కి కొట్టడం వీడియోలో కనిపిస్తుంది. గంజాయి మత్తులో కానిస్టేబుల్‌పై దాడి చేశారంటూ ఆ ముగ్గురు యువకులను చావబాదడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చణీయాంశంగా మారింది. నిందితులు తప్పుచేసినట్లు భావిస్తే అరెస్టు చేసి, కోర్టు ముందు హాజరు పరచాలి. అంతేకానీ ఇలా దాడికి తెగబడం ఏంటని కొన్ని వర్గాల నుంచి విమర్శలు వచ్చాయి. తప్పు చేసినా.. నిందితులను కొట్టే హక్కు పోలీసులకు లేదని చట్టం చెబుతుంది. కానీ నిబంధనలు తుంగలో తొక్కి రక్షణ ఇవ్వవల్సిన పోలీసులే ఇలా అమానుషంగా ప్రవర్తించడం ఏంటని మానవ హక్కుల సంఘాలు, ప్రతిపక్ష



నేతలు ఏంటని ప్రశ్నించారు. వీడియో వైరల్ కావడంతో లాఠీ ఛార్జీ చేయడంతో దీనిపై ఎస్పీ సతీష్ తాజాగా స్పందించారు.

**– తెనాలి అరికాలి కోటింగ్ వైరల్ వీడియోపై గుంటూరు ఎస్పీ సతీష్ కుమార్ స్పందన..**

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ దీనిపై స్పందిస్తూ విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో కేసు పరిశీలనలో ఉందన్నారు. నెలరోజుల క్రితం ఐతానగర్‌లో గంజాయి మత్తులో కానిస్టేబుల్ చిరంజీవిపై దాడికి పాల్పడ్డ విక్టర్, బాబూలాల్, రాకేష్‌లు.. ఇప్పటికే పలు క్రిమినల్ కేసులలో రౌడీషీటర్లు. కేసు నమోదు చేసి నిందితులపై చట్టబద్ధంగా తెనాలి పోలీసులు చర్యలు తీసుకున్నారు. నడిరోడ్డుపై అరికాలి కోటింగ్ విధించిన ఘటనలో.. పోలీసుల చర్యలపై అనవసర ప్రచారం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణ కోసం బాధ్యతాయుతంగా పోలీసులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. గుంటూరు జిల్లా పోలీస్ శాఖ న్యాయం, పారదర్శకతకే కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.

## మరోసారి టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి స్వీకరించారు. అప్పటి నుంచి గడిచిన మూడు దశాబ్దాలుగా ఆ పదవిలో కొనసాగుతున్నారు. 2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఉన్న ఆయన.. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. చంద్రబాబుకు పార్టీపై ఉన్న పట్టుదల, ప్రజల సమస్యలపై ఆయన చేస్తున్న కృషి, నాయకత్వ నైపుణ్యం ఇలా పలు అంశాలు ఆయనను మరోసారి అగ్రస్థానానికి చేర్చాయి. ఈ ఎన్నిక ద్వారా ఆయన నాయకత్వానికి పార్టీలో మద్దతు మరోసారి స్పష్టమైంది.

## బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్

మొదటిపేజీ తరువాయి ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హుందాగా ప్రవర్తించాలని సూచించారు. బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.



గురువారం
29 - 05 - 2025
మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# నేత విష్ణు ఆధ్వర్యంలో మహానాడుకు తరలిన తెదేపా శ్రేణులు

– వందలాది అనుచరులతో కదిలిన డిసిసిబి ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి
– నేతలు,కార్యకర్తల్లో మరింత ఆత్మస్థైర్యం పెంచడమే ధ్యేయమని వెల్లడి





(మన గళం,కర్నూలు సిటి) : కడపలో జరుగుతున్న తెదేపా మహానాడుకు నగరం నుంచి ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లాయి. బుధవారం నగరంలోని స్థానిక చిరంజీవి పార్క్ నుంచి ఆ పార్టీ సీనియర్ నేత, డిసిసిబి ఛైర్మన్ డి.విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ అభిమానులు,నేతలు,కార్యకర్తలు వందలాది వాహనాల్లో కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా నేత డి.విష్ణువర్ధన్ రెడ్డి పాత్రికేయులతో మాట్లాడుతూ పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానుల్లో మరింతగా ఆత్మస్థైర్యాన్ని నింపడమే ఈ మహానాడు కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ల సుపరిపాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా డెవలప్ అవుతుందన్నారు. ప్రజల అవసరాల మేరకు రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు దశల వారీగా అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తారన్నారు. కడప ఏ ఒక్కరి అడ్డా కాదని, సీఎం చంద్రబాబు,నేత లోకేష్ ల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మహానాడు కార్యక్రమానికి నేతలు, కార్యకర్తలు,అభిమానులు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారన్నారు. కోడుమూరు తన అడ్డా కాదని, దివంగత మహా నేత ఎన్టీఆర్ అడ్డా అన్నారు. డిసిసిబి ఛైర్మన్ పదవి తాను ఆశించలేదని, అధిష్టానం ఆదేశాల మేరకు తాను స్వీకరించానన్నారు. పదవి ఉన్నా, లేకున్నా పార్టీ బలోపేతానికి, పటిష్టతకు తాను శ్రమిస్తానని ఆయన చెప్పారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



మన గళం,కర్నూలు సిటి : తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు జన్మదినం సందర్భంగా కర్నూలు కొత్త బస్టాండ్ దగ్గర్లో ఉన్న రక్ష హాస్పిటల్ నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. నంద్యాల ఎంపీ మరియు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రక్షా హాస్పిటల్ ఎండి కురువ నాగరాజు రావడం జరిగింది. కర్నూలు జిల్లా నారా లోకేష్ యువసేన ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు కురువ శివ నారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో రక్షా హాస్పిటల్ ఎండి కురువనాగరాజ్, కర్నూలు జిల్లా నారా లోకేష్ యువసేన అధ్యక్షులు కురవ కల్లె శివ నారాయణ, కురువ సంఘం జిల్లా ట్రెజరీ మహేంద్ర, 57 ఎస్సీ ఉపకులాల జాతీయ ఉపాధ్యక్షులు సిజి శివయ్య, నాగలాపురం టిడిపి సీనియర్ నాయకులు , మాజీ కేడీసీసి డైరెక్టర్ శ్రీనివాసులు, మరియు టిడిపి పార్టీ అభిమానులు, ఎన్టీఆర్ అభిమానులు, ఈ కార్యక్రమానికి వచ్చి జయప్రదం చేయడం జరిగినది. ఈసందర్భంగా ఎన్టీఆర్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కొనియాడారు.

# అనాథ పిల్లల గుర్తింపుపై శిక్షణ



మన గళం,కర్నూలు లీగల్ : జాతీయ,రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థల ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఇంఛార్జ్ ప్రధాన న్యాయమూర్తి కమలాదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి బుధవారం కర్నూలు జిల్లా న్యాయ సేవాసదన్ లో గవర్నమెంట్ లైన్ డిపార్ట్మెంట్ల లతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న దిక్కులేని/అనాథ పిల్లలను గుర్తించడంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జడ్జి గారు మాట్లాడుతూ గౌరవనీయులైన జాతీయ న్యాయ సేవల అథారిటీ 13-05-2025న సాథి ప్రచార పత్రాన్ని "సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ %డ% హోలిస్టిక్ ఇంక్లూజన్"ను ప్రారంభించిందని మరియు దేశవ్యాప్తంగా ఉన్న దిక్కులేని/అనాథ పిల్లలను గుర్తించడం మరియు మద్దతు ఇవ్వడం ఈ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యం, ఆధార్ నమోదు, చట్టపరమైన సహాయం మరియు సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం ద్వారా ఏ బిడ్డకు చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు మరియు హక్కులను పొందే అవకాశం లేకుండా ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. గౌరవనీయులైన నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సూచించిన సమయపాలన ప్రకారం వివిధ దశల్లో ప్రచారాన్ని అమలు చేయడానికి కాలక్రమాన్ని నిర్ణయించామని తెలిపారు. తదనుగుణంగా జిల్లా న్యాయ సేవల అథారిటీ, కర్నూలు వారు కింది సభ్యులతో కూడిన జిల్లా సాథి కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కమిటీలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి చైర్మన్ గాను మరియు సభ్యులుగా జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్, ఆధార్ ఎన్రోల్మెంట్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్, జువేనైల్ యూనిట్ నుంచి పోలీస్ ఆఫీసర్, ప్యానెల్ లాయర్స్, ప్యారా లీగల్ వాలంటీర్స్ అనాధ శరణాలయాలు%డ% చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ప్రతినిధులతో కూడిన వారు ఉంటారని తెలిపారు. ఈ కమిటీ దిక్కులేని పిల్లలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను ఇప్పించడంతో పాటు వివిధ గవర్నమెంట్ పథకాలతో వారిని అనుసంధానం చేసి వారికి విద్య మరియు గవర్నమెంట్ పథకాలన్నీ వర్తింప చేసేలా కృషి చేస్తాయని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రతి ఒక్క అనాధ/ దిక్కులేని పిల్లలకు ఆధార్ కార్డులు కలిగి ఉండేలా ఈ డిపార్ట్మెంట్లన్నీ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఎవరికైనా అనాథ పిల్లలు కనిపించిన 15100 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేస్తే వెంటనే న్యాయ సహాయం అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు నంద్యాల డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లైన శాంతి కళా, వెంకటరమణ, డిస్ట్రిక్ట్ రెవెన్యూ ఆఫీస్ సూపరింటెండెంట్ రాజేశ్వరి, డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, ఐసిడిఎస్ నంద్యాల పిడి లీలావతి,నంద్యాల డీ ఈ ఓ, జనార్ధన్ రెడ్డి, వన్ టౌన్ సిఐ రామానాయుడు, ప్యానల్ లాయర్స్ లక్ష్మీనారాయణ, రాం పుల్లయ్య మరియు ప్యారా లీగల్ వాలెంటీర్స్ రాయపాటి శ్రీనివాసులు,సుధారాణి, గోపి, హేమంత్ పాల్గొన్నారు.

# ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ

– జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా



మన గళం,కర్నూలు కలెక్టరేట్ : ఓటరు నమోదు కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని, అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పేర్కొన్నారు..బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి పోలింగ్ స్టేషన్ కు బిఎల్ఓ ప్రభుత్వం తరపున ఉంటారని మరియు రాజకీయ పార్టీల తరపున బిఎల్ఏ ద్వారా అర్హులైన వారితో దరఖాస్తు చేయించి ఓటర్ గా నమోదు ను చేయించాలని తెలిపారు. ఆన్ లైన్ ద్వారా ఎప్పుడైనా ఓటర్ నమోదు చేయించుకోవచ్చని ప్రతినిధులకు తెలియజేశారు. ఆన్ లైన్ ఓటర్ నమోదు కు సంబంధిత ఓటర్ ఫోన్ నెంబర్ కు వన్ టైం పాస్వర్డ్ వస్తుందని, దాని ద్వారా ఓటర్ నమోదు జరుగుతుందని తెలియజేశారు. బి ఎల్ ఓ ల ద్వారా 15 రోజులకు ఒకసారి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటరు నమోదు ప్రత్యేక కార్యక్రమం కూడా చేపడతామని కలెక్టర్ తెలిపారు. ఈ ఆర్ ఓ లు ప్రతి కాలేజీకి వెళ్లి 18 సంవత్సరాలు నిండిన యువత నుండి అప్లికేషన్లు తీసుకొని వారిని ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియ చేపడతామని తెలిపారు. ఒక కుటుంబంలోని ఓటర్ లు అందరూ ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలాగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఒకవేళ ఆ విధంగా లేనిచో సంబంధిత ఫార్మ్ ద్వారా వారిని ఒకే పోలింగ్ స్టేషన్లో చేర్చే చర్యలు తీసుకుంటామని తెలిపారు. హిజ్రాల కు ఓటు హక్కును కల్పించామని, మిగిలిన వారి చిరునామాలు అన్నీ సేకరించుకొని ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఓటు హక్కు కల్పించడానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు నమోదు కార్యక్రమం లో పాల్గొని ఓటరుగా నమోదు చేసుకునే విషయాన్ని ప్రభుత్వం ప్రచారం చేస్తుందని, అలాగే రాజకీయ పార్టీలు కూడా ప్రచారం చేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. సమావేశంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున మాలిక్ బాషా, భారతీయ జనతా పార్టీ తరపున సాయి ప్రదీప్, బహుజన్ సమాజ్వాది పార్టీ తరపున అరుణ్ కుమార్, జనసేన పార్టీ తరపున మంజునాథ్, కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా తరపున రామకృష్ణ పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

– ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన ... కర్నూలు డిఎస్పి జె . బాబు ప్రసాద్



మన గళం,కర్నూలు క్రైం : తెలుగు ప్రజల కోసం పాలనాపరంగా పలు సామాజిక సంస్కరణలు, అమలు చేసిన ఘనత దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకే దక్కుతుందని, కర్నూల్ డిఎస్పి జె . బాబు ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ చలనచిత్ర నటుడు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ చిత్రపటానికి కర్నూలు డిఎస్పి జె . బాబు ప్రసాద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కర్నూలు డిఎస్పి జె . బాబు ప్రసాద్.మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా అనేక సేవలందించడంతో పాటు చలనచిత్రాల్లో, నిజజీవితంలోనూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని, కీర్తిని ప్రపంచ వేదికపై చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నారాయణ, ఏఆర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్

మన గళం,కర్నూలు కలెక్టరేట్ : విప్లవాత్మక నిర్ణయాలతో సంక్షేమ పాలనకు శ్రీకారం చుట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. బుధవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ తెలుగుజాతి వైభవాన్ని ప్రపంచానికి చాటిన సుప్రసిద్ధ నటులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు జయంతి మహోత్సవ వేడుకలను నిర్వహించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1923 సంవత్సరం మే 28 వ తేదీన నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించడం జరిగిందన్నారు.. గుడివాడ ఆర్డీఓ గా తాను పని చేసిన సమయంలో నిమ్మకూరు గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు.. నిమ్మకూరులో సాధారణ కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ రంగంలో మహానటుడిగా ఎదిగారన్నారు.. విద్యార్థి దశలో, రాజకీయ రంగంలో ఎన్టీఆర్ గారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమన్నారు.. ప్రతిభ ఉంటే అవకాశాలు వస్తాయని చెప్పేందుకు ఎన్టీఆర్ గారి జీవితం మంచి ఉదాహరణ అన్నారు.. రాజకీయ ప్రవేశం చేసిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు..అనేక సంస్కరణలతో సంక్షేమ పాలన అందించారన్నారు..రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తూ దేశంలోనే విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు.. క్రమ శిక్షణ, పట్టుదల తో ఆయన జీవితంలో అనేక విజయాలు సాధించారన్నారు. రాజకీయ జీవితంలో విజయం సాధించి దాదాపు 7 సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా పని చేశారన్నారు.. 72 సంవత్సరాల జీవిత కాలంలో ప్రభుత్వం నుండి పద్మశ్రీ ,ఫిలింఫేర్ అవార్డులు చాలా తీసుకున్నారన్నారు.. సినిమా రంగంలో ఆయన చేసిన సినిమాలు, నటించిన పాత్రల ద్వారా జీవితంలో ఎన్నో పాఠాలు నేర్పించాయన్నారు.. పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలు ఒక సందేశాన్ని ఇస్తాయన్నారు.. సర్దార్ పాపారాయుడు, బొబ్బిలి పులి లాంటి సినిమాలు దేశభక్తి ని రగిలిస్తాయన్నారు..శ్రీరాముడు, శ్రీకృష్ణుడు లాంటి పాత్రల్లో ఆయనను చూసినప్పుడు దేవుడంటే ఇలాగే ఉంటాడని అనిపిస్తుందన్నారు.. దర్శకత్వం, నిర్మాతగా చేస్తూ, నటుడిగా మూడు, ఐదు పాత్రలు చేయగలుగుతున్నారంటే ఆయనలో ఉన్న ప్రతిభ, వృత్తి పట్ల ఉన్న


- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మక్కువను తెలుసుకోవచ్చునని కలెక్టర్ ఎన్టీఆర్ గురించి కొనియాడారు..జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందన్నారు. స్వర్గీయ నందమూరి తారక రామారావు సామాన్య కుటుంబంలో జన్మించి అంచెల అంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో ఎన్టీఆర్ స్థిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు.. నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ పేద ప్రజల కోసం 2 రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని జాయింట్ కలెక్టర్ ప్రశంసించారు. కళాకారుడు మద్దయ్య ఎన్టీఆర్ సినిమాల్లో ని పాటలను పాడి అందరినీ ఉల్లాస పరిచారు....సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అంతకముందు కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి కలెక్టర్ పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, జిల్లా అధికారులు, నగర కార్పొరేటర్ పరమేష్, పొదుపు గ్రూపుల మహిళలు, స్వచ్ఛంద సంస్థల తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

**- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు**



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి క్రీ.శే. నందమూరి తారక రామారావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పేదలకు 2 రూపాయలకే బియ్యం, తాలుకా వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. చిన్న గ్రామంలో జన్మించి, దేశంలో ఎంతో ప్రఖ్యాతి పొందారని, చరిత్రలో నిలిచిపోయేలా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీరంతా మద్రాసు వెళ్ళకుండా స్థానిక ఆంధ్ర ప్రాంతానికి తాగునీటి అందించేందుకు కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ, సినిమా రంగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారని, క్రమంతప్పకుండా సమయపాలన పాటించేవారని, నేటి సమాజం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం నాయకుడు వెంకటేశ్వర్లుపై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరించుకోవాలి

**- పరిశ్రమలో వాడే రసాయనాల వివరాలు బయటపెట్టాలి**
**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**




మన గళం,కర్నూలు సిటి : సిపిఎం నాయకులు, మోటార్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ ఇంఛార్జి వడ్ల వెంకటేశ్వర్లుపై కర్నూలు మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం కర్నూలులోని సుందరయ్య భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర మంత్రి టిజి భరత్ తండ్రి, మాజీ ఎంపీ టిజి వెంకటేష్‌కు చెందిన పరిశ్రమ కాలుష్యంపై కవిత రాసినందుకు వెంకటేశ్వర్లును ఈ నెల 19 నుంచి రెండు రోజులు పోలీస్ స్టేషన్‌లో నిర్భందించి 22న ఫిర్యాదు అందినట్లు దొంగతనం కేసు నమోదు చేశారని తెలిపారు. పరిశ్రమ అంశంపై బ్లాక్ మెయిల్ చేసి పరిశ్రమలో పని చేసే సెక్యూరిటీ కాంట్రాక్టర్‌ను డబ్బులు అడిగాడని, ఇవ్వనందుకు రూ.9వేలు దొంగతనం చేసినట్లు కేసు పెట్టారని చెప్పారు. రాజకీయ పార్టీ కార్యకర్త సెక్యూరిటీని బ్లాక్ మెయిల్ చేస్తే డబ్బులు వస్తాయా? పోలీసులకు మతి ఉందా? అని ప్రశ్నించారు. వెంకటేశ్వర్లు పని లేకుండా దొంగతనాలు చేస్తున్నారని చెబుతున్నారని, ఆయనపై ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పాలని నిలదీశారు. విస్తరణ కోసం ఈ నెల 14న సొంత మనుషులతో ఫ్యాక్టరీలో ప్రజాభిప్రాయ సేకరణ చేసి అంతా ఓకే అనిపించుకున్నారన్నారు. పరిశ్రమలో ప్రజాభిప్రాయ సేకరణ ఎలా పెడతారని, యజమానిని ఎలా పిలుస్తారని ప్రశ్నించారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, జి.రామకృష్ణ, కెవి నారాయణ, ఎండి ఆనంద్‌బాబు, టి.రాముడు పాల్గొన్నారు.

# కాలుష్యంతో ఆయాసం... దిగుబడి రాని పంటలు


- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముందు ఈ తాండ్రపాడు గ్రామస్థుల ఆవేదన

మన గళం,కర్నూలు రూరల్ : టిజివి ఎస్ఆర్ఎఎసి ప్రభావిత గ్రామమైన కర్నూలు మండలం ఈ తాండ్రపాడులో బుధవారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పర్యటించారు. పరిశ్రమ వల్ల వస్తున్న దుష్ఫలితాల గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ నుంచి వచ్చే వాసన వల్ల ఆయాసం వస్తోందని మహిళలు శ్రీనివాసరావు దృష్టికి తీసుకొచ్చారు. టిజి వెంకటేష్ బకాసురుడని, అందరినీ తినేస్తాడని చెప్పారు. వాతావరణ కాలుష్యం వల్ల పంటలు పండటం లేదని, దిగుబడి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బోర్లు వేస్తే నీళ్లు ఎర్రగా వస్తున్నాయని తెలిపారు. వ్యర్థాలను తుంగభద్రలోకి కలుపుతున్నారని చెప్పారు. పనికి పోతే స్థానికులు వద్దంటున్నారని, పరిశ్రమ కాలుష్యాన్ని భరిస్తున్నా తమకు ఉద్యోగాలు ఇవ్వడం లేదని యువకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులను వద్దంటే ఎక్కడి వెళ్లాలని ప్రశ్నించారు.హక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలి

–సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

హక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఈ తాండ్రపాడు గ్రామస్థులకు సూచించారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాక్టరీ వల్ల ఉద్యోగాలు వస్తాయని ఆశిస్తే జబ్బులు మాత్రం వచ్చాయన్నారు. ఫ్యాక్టరీ వల్ల వచ్చిన మేలేంటని ప్రశ్నించారు. రాత్రి పూట వచ్చే వాసనతో ఆయాసం వస్తోందని, పంటలు పండక ఉద్యోగాలు రాక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దత్తత తీసుకోవడం అంటే ఊరు మొత్తం వెళ్లిపోయేలా చేయడమా అని ప్రశ్నించారు. ఫ్యాక్టరీతో లాభం వస్తుందంటే అందరూ ఆహ్వానిస్తారని, ఏ రూపంలో చూసినా లాభం కనిపించడం లేదని తెలిపారు. పరిశ్రమ నుంచి వచ్చే కాలుష్యాన్ని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. కాలుష్యం వల్ల ఊరు వల్లకాడుగా మారిపోతుందన్నారు. ఎదిరించే అందరిపై కేసులు పెడుతున్నారని, తప్పుడు కేసులను గ్రామస్థులు ప్రశ్నించాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ మాట్లాడుతూ పరిశ్రమ విస్తరణ ప్రజాభిప్రాయ సేకరణలో నిబంధనలు పాటించలేదన్నారు. తాము పరిశ్రమకు వ్యతిరేకం కాదన్నారు. స్థానికులను చివరికి కాంట్రాక్ట్ లేబర్‌గా కూడా తీసుకోవడం లేదన్నారు. స్థానికులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో జాబితా బయటపెట్టాలన్నారు. స్థానికులకు ఉద్యోగాల కోసం గ్రామస్థులు పోరాడాలని, సిపిఎం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పిఎస్.రాధాకృష్ణ, జి.రామకృష్ణ, కెవి నారాయణ, ఎండి ఆనంద్‌బాబు, టి.రాముడు, కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు సి.గురుశేఖర్, వై నగేష్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్ అబ్దుల్లా, కర్నూలు మండల కార్యదర్శి హుసేనయ్య, ఈ తాండ్రపాడు సర్పంచి బాలపీరా పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

హిందీ చిత్ర పరిశ్రమలో అగ్రగామి పృథ్వీరాజ్

పృథ్వీరాజ్ కపూర్ భారతీయ థియేటర్ కు ఆద్యుడు. హిందీ సినీ పరిశ్రమలో పేరొందిన నటుడు. కపూర్ వంశ పితామహుడు, ఆయనకు సంబంధించి ఐదు తరాలు హిందీ సినిమా రంగం (బాలీవుడ్) లో నటించడం విశేషం. పృథ్వీరాజ్ 1906, నవంబరు 3న పాకిస్తాన్ లోని లయాల్‌పూర్ వద్ద (ఇప్పుడు ఫైసలాబాద్) ఉన్న సముంద్రీలో మధ్య తరగతి, హిందూ ఖత్రి కుటుంబంలో జన్మించాడు. పృథ్వీరాజ్ పంజాబీ, హిందీ భాషలు మాట్లాడేవాడు. కపూర్ కుటుంబం పంజాబీ హిందూ మూలానికి చెందిన కుటుంబం. పృథ్వీరాజ్ కపూర్ ఈ కుటుంబం నుంచి మొట్టమొదటి సినిమా నటుడు. పాకిస్థానీ పంజాబ్ లోని సముంద్రి పట్టణంలో 1906లో జన్మించారు పృథ్వీరాజ్. ఆయన తండ్రి బసవేశ్వరనాథ్ కపూర్ పేష్వార్ లో భారత ఇంపీరియల్ పోలీస్ శాఖలో పోలీసు అధికారిగా పనిచేశాడు. పృథ్వీరాజ్ తాత సముంద్రి పట్టణానికి తహశీల్దారుగా వ్యవహరించేవారు. తన స్వస్థలమైన లిల్లాపూర్, పెషావర్లలో థియేటర్ ఆర్టిస్ట్ గా తన నటనా వృత్తిని ప్రారంభించాడు. 1928 లో, పృథ్వీరాజ్ తన అత్త నుండి అరువు తెచ్చుకున్న కొంత డబ్బుతో బొంబాయికి (ఇప్పుడు ముంబై) వెళ్లి ఇంపీరియల్ ఫిల్మ్ కంపెనీలో చేరాడు. సంస్థలో సినిమాల్లో చిన్న పాత్రలు చేయడం ప్రారంభించాడు. 1929 లో కపూర్ తన మూడవ చిత్రం సినిమా గర్ల్ లో మొదటి ప్రధాన పాత్రను పొందాడు. దో ధారి తల్వార్ , షేర్-ఎ-అరా బి మరియు ప్రిన్స్ విజయ కుమార్ వంటి తొమ్మిది నిశ్శబ్ద చిత్రాలలో పృథ్వీరాజ్ నటించాడు. 1931 లో, భారత దేశంలో మొట్టమొదటి టాకీ, “ఆలం అరా” విడుదలైంది. ఆ చారిత్రక చిత్రంలో కపూర్ సహాయక పాత్ర పోషించాడు. ప్రఖ్యాత థియేటర్ నటుడిగా, పృథ్వీరాజ్ బ్రిటిష్ ప్లేహౌస్ అయిన గ్రాంట్ ఆండర్సన్ థియేటర్ కంపెనీలో చేరాడు. ఆయన చేరిన వెంటనే కంపెనీ ఇంగ్లాండ్ కు మారింది. 1946 లో, పృథ్వీరాజ్ కపూర్ పృథ్వీ థియేటర్స్ అనే థియేటర్ సంస్థను స్థాపించాడు, పృథ్వీరాజ్ పృథ్వీ థియేటర్లలో పెట్టుబడులు పెట్టాడు, ఇది భారతదేశం అంతటా చిరస్మరణీయమైన ప్రదర్శనలను అందించింది. ఆ నాటకాలు అత్యంత ప్రభావవంతమైనవి. భారత స్వాతంత్ర్య ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి యువతను ప్రేరేపించాయి. 16 సంవత్సరాల కాలంలో థియేటర్ 2,662 ప్రదర్శనలను ప్రదర్శించింది. ఇందులో పృథ్వీరాజ్ ప్రధాన నటుడిగా నటించాడు. 1996 లో, థియేటర్ యొక్క గోల్డెన్ జూబ్లీలో, ఇండియన్ పోస్ట్ రెండు రూపాయల పోస్టల్ స్టాంప్‌ను జారీ చేసింది. భారతీయ సినిమా 100 సంవత్సరాల సందర్భంగా, మరొక తపాలా బిళ్ళను ఇండియా పోస్ట్ 3 మే 2013 న విడుదల చేసింది. ఆయన ప్రసిద్ధ నాటకాల్లో ఒకటైన ఒక ముస్లిం మరియు హిందూ స్నేహితుడి కథ, 13 ఏప్రిల్ 1947 న ప్రారంభమైన “పఠాన్” నాటకం. అది ముంబైలో దాదాపు 600 సార్లు వేదికపై ప్రదర్శించ బడింది. 1950 దశాబ్దం చివరి నాటికి, ట్రావెలింగ్ థియేటర్ యుగం, సినిమా ప్రభావ కారణంగా అంతిమ దశకు చేరుకుంది. క్రమంగా పృథ్వీ థియేటర్ కార్యకలాపాలను నిలిపి వేసాడు. తన సొంత కుమారులతో సహా చిత్ర నిర్మాతల నుండి అప్పుడప్పుడు ఆఫర్లను అంగీకరించాడు. తన కుమారుడు రాజ్ కపూర్ తో కలిసి 1951 చిత్రం అవారాలో కనిపించాడు. తరువాత, పృథ్వీ థియేటర్ ఇండియన్ షేక్స్పియర్ థియేటర్ సంస్థ “షేక్స్పియెర్నా” తో విలీనం అయ్యింది. సంస్థ 5 నవంబర్ 1978 న ముంబైలో పృథ్వీ థియేటర్ ప్రారంభోత్సవంతో శాశ్వత గృహాన్ని పొందింది. ఆయన చిత్రాలలో ఒకటి, కల్ ఆజ్ అవుర్ కల్ , కపూర్ కుటుంబానికి చెందిన మూడు తరాలు - కుమారుడు రాజ్ కపూర్, మనవడు రణధీర్ కపూర్ మరియు పృథ్వీరాజ్. పృథ్వీరాజ్ తండ్రి, దేవాన్ బాషేశ్వర్నాథ్ కపూర్ కూడా రాజ్ కపూర్ చిత్రం అవారాలో అతిథి పాత్రలో నటించారు.పృథ్వీరాజ్ ముగ్గురు కుమారులు రాజ్ కపూర్, షమ్మీ కపూర్, శశి కపూర్ లు గొప్ప నటులే. భారతీయ సినిమా చరిత్రలో రాజ్ కపూర్ ను “ది గ్రేటెస్ట్ షోమాన్”గా అభివర్ణిస్తారు. రాజ్ కపూర్ బాలీవుడ్ లో ప్రసిద్ధ నటుడే గాక, నిర్మాత, దర్శకునిగా కూడా మంచి కృషి చేశాడు. రాజ్ కపూర్ కుమారులు రణధీర్ కపూర్, రిషి కపూర్ లు బాలీవుడ్ లో మంచి నటులుగా గుర్తింపు తెచ్చుకోగా, చిన్న కుమారుడు రాజీవ్ కపూర్ మాత్రం అంతగా రాణించలేదు. శశి కపూర్ కుమార్తె సంజన కపూర్ కూడా నటిగా మంచి గుర్తింపే తెచ్చుకున్నది. కానీ ఆమె చాలా తక్కువ సినిమాల్లో నటించింది. రణధీర్ కపూర్ నటి బబితాను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమార్తెలు కరిష్మా కపూర్, కరీనా కపూర్. ఇద్దరు బాలీవుడ్ లో బాగా రాణించినవారే. కరీనా మాత్రం ఇప్పటికి టాప్ హీరోయిన్ గా కొనసాగుతున్నది. రిషి కపూర్ నటి నీతూ సింగ్ ను వివాహం చేసుకున్నాడు. రణబీర్ కపూర్ వీరి కుమారుడే. బాలీవుడ్ లో అగ్ర కథానాయకుల్లో ఒకరిగా గుర్తింపు పొందాడు రణబీర్.రాజకపూర్ కూతురు రితుకపూర్, రంజన్ నందల కుమారుడు నిఖిల్ నంద- అమితాబ్ బచ్చన్, జయ బచ్చన్ ల కుమార్తె శ్వేత బచ్చన్ ను వివాహం చేసుకున్నాడు. అలా కపూర్ కుటుంబం భారత దేశంలో ఐదు తరాల సినీ కళాకారులను కలిగి ఉన్న ఏకైక కుటుంబంగా మిగిలి పోయింది.. ఆలం ఆరా (1931) (భారత మొదటి టాకీ సినిమా)బీ విద్యాపతి (1937)బీ సికందర్ (1941)బీ ఆవారా (1951)బీ ఆనంద్ మఠ్ (1952)బీ పర్దేశీ (1957)బీ మొఘల్ ఎ ఆజం (1960) (అక్బర్ చక్రవర్తి పాత్ర)బీ జిందగీ (1964)బీ ధాకూ మంగళ్.సింగ్ (1966)బీ హీర్ రాంఝా (1970)బీ కల్ ఆజ్ ఔర్ కల్ (1971)బీ సాక్షాత్కార - (కన్నడ) (1971)బీ తదితరాల్లో భిన్నమైన పాత్రలలో ప్రతిభ కనబరిచిన నటునిగా గుర్తింపు పొందాడు. ఆయన పంజాబీ చిత్రాలలో నానక్ దుఖియా సబ్ సంసార్ (1970) మరియు మేలే మిత్రాన్ దే (1972) లలో కూడా నటించాడు. మొఘల్ ఎ ఆజం (1960)లో అక్బర్ పాత్ర మరువ లేనిది. 1954 లో ఆయనకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ , మరియు 1969 లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డులను ప్రదానం చేసింది. ఎనిమిదేళ్ల పాటు నామినేటెడ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగాడు. 1972 మే 29న (వయసు 70) మరణించాడు. పృథ్వీరాజ్ కు కుమారులు షంషేర్ రాజ్ (షమ్మీ) మరియు బల్బీర్ రాజ్ (శశి) (వారు ప్రసిద్ధ నటులు, చిత్ర నిర్మాతలుగా మారారు), కుమార్తె ఉర్మిలా సియాల్. ఆయన 1949%-% రాష్ట్రపతి మెడల్‌బీ 1954%-% సంగీత నాటక అకాడమీబీ ఫెలోషిప్. (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1956- సంగీత నాటక అకాడమీ అవార్డు (సంగీత నాటక అకాడమీ ద్వారా)బీ 1969%-% భారత ప్రభుత్వం నుండి పద్మభూషణ్ అవార్డులను అందు కున్నారు. ఆయనకు మరణానంతరం 1971 సంవత్సరానికి దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు లభించింది.

# 102వ ఎన్టీఆర్ జయంతిని ఘనంగా నిర్వహించిన టిడిపి శ్రేణులు





మన గళం డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు, కి?శే? నందమూరి తారక రామారావు 102వ జయంతిని పురస్కరించుకొని డోన్ పట్టణంలోని తారక రామ్ నగర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగానివాళులర్పించిన కూటమి నాయకులు,కార్యకర్తలు, మరియు అభిమానులు. ఎన్టీఆర్ గొప్ప సేవలను స్మరించుకుంటూ, ఆయన తెలుగు ప్రజల కోసం చేసిన త్యాగాలు, రాజకీయ జీవితం, సినీ కీర్తిని ప్రస్తావిస్తూ,ఎన్టీఆర్ గారి జీవితం కొత్త తరానికి మార్గదర్శకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు ఓబులాపురం శశి రెడ్డి ,లక్క సాగరం లక్ష్మి రెడ్డి, టైలర్ ఖాజా, ఓం ప్రకాష్, శేషీ ఫణి గౌడ్, వెంకటాపురం పవన్ కుమార్ రెడ్డి, ఉడుములపాడు నాగభూషణం, ఎద్దు పెంట వెంకటేష్ వివిధ గ్రామాల నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.,

# తెలుగువారి ఖ్యాతిని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు నందమూరి తారకరామారావు

- రాయలసీమ జిల్లాలను సస్యశ్యామలం చేసిన మహెూన్నత వ్యక్తి
- కలెక్టరేట్ లో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మన గళం,నంద్యాల కలెక్టరేట్ : తెలుగువారి ఖ్యాతిని దేశ నలుమూల చాటి చెప్పిన గొప్ప మహనీయ వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నందమూరి తారకరామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, డిఆర్ఓ రాము నాయక్, పర్యాటక శాఖ అధికారి సత్యనారాయణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ తెలుగు ఖ్యాతిని దేశ నలుమూల వ్యాప్తి చేయడానికి నందమూరి తారక రామారావు గారు ఎంతో కృషి చేశారన్నారు. ఎన్టీఆర్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. ఎన్టీఆర్ గారు గొప్ప నటుడిగా ఎన్నో చిత్రాల్లో నటించారని ఇప్పటికీ కూడా మేజర్ చంద్రకాంత్, మిస్సమ్మ, గుండమ్మ కథ చిత్రాలు అందరి మనస్సుల్లో చిరస్థాయిగా గుర్తు ఉండిపోయాన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ నుండి సమయపాలన, మంచితనం, ఇచ్చిన మాటను తప్పకపోవడం లాంటి సుగుణాలు వారిలో ఎన్నో ఉన్నాయని...వాటిని యువత స్ఫూర్తిగా తీసుకొని వారి జీవితాలకు అన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అదే విధంగా ప్రజల శ్రేయస్సు కోసం పార్టీని స్థాపించి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. కోస్తా జిల్లాలకు ధీటుగా రాయలసీమ జిల్లాలు ముందుండాలన్న ఆలోచనతో జిల్లాలో పోతిరెడ్డిపాడు, బనకచర్ల ప్రాజెక్టులను నిర్మించి రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు అవిరళ కృషి చేశారని కలెక్టర్ తెలిపారు. జిల్లా సస్యశ్యామలంగా ఉండే విధంగా అప్పట్లో వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశ స్థూల దేశీయోత్పత్తి పెంచడానికి ఎంతో దోహద పడిందన్న విషయాలను రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, శ్రీశైలం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి వారల నుండి తెలుసుకోవడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. జిల్లాకు కలెక్టర్ గా వచ్చినప్పటి నుండి ఎన్టీఆర్ గారి గురించి ఎన్నో విషయాలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉదయాన్నే అధికారులకు ల్యాండ్ లైన్ ద్వారా ఫోన్ చేసి పలు అంశాలపై ఆరా తీసేవారని, ప్రతి వారం సంబంధిత మంత్రిని, ప్రిన్సిపల్ సెక్రటరీలను ఇంటికి ఆహ్వానించి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించేవారని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా ఎన్టీఆర్ నాయకత్వాన్ని కొనసాగిస్తూ వారి సంతతి రాజకీయ, నటన పరంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. నందమూరి తారక రామారావు గారు పిల్లల నుండి పెద్దల వరకు ఆప్యాయంగా, ఆత్మీయతతో పలకరించేవారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్న పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారికి జయంతి వేడుకలకు విచ్చేసిన వారందరికీ కలెక్టర్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు సురవ శరణ్యత సంఘం అధ్యక్షుడు గెలివి సహదేవుడు, శ్రీనివాసరెడ్డి, జిల్లా అధికారులు తదితరులు నందమూరి తారకరామారావు గారి గురించి పలు అంశాలను ప్రస్తావించారు. అనంతరం బాల భవన్ విద్యార్థినిలు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలకు జాయింట్ కలెక్టర్ బహుమతి ప్రధానం చేశారు.

# సమస్య పరిష్కరించాలని డిఎస్పీ కి వినతి పత్రం ఇచ్చిన కొసిగి రైతు



మన గళం,కోసిగి : పొలం సమస్య పరిష్కరించాలని మంత్రాలయం నియోజకవర్గం కొసిగి మండలం కొసిగి కి చెందిన భాదితురాలు ఈరమ్మ కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్ కు వినతిపత్రం అందించారు. కొసిగి లో సర్వే నెంబర్ 76-ఏ1 లో ఈరమ్మ కు మూడున్నర ఎకరాల పొలం ఉంది. ఈపోలానికి పక్కన ఉన్న నరసయ్యకు చెందిన పొందని ఈరమ్మ తెలిపారు. తమ పోలంలోని హద్దులను దాటి తమపొలంలోకి నరసయ్య వస్తున్నారని ఆమె తెలిపారు. ఈవిషయంలో తమ కుటుంబ సభ్యులపై నరసయ్య దాడికి పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడి సమయంలో తమను కుక్కలు కాపాడాయన్నారు. తనపై తప్పుడు కేసులు సైతం పెట్టారని ఈరమ్మ తెలిపారు.తమపై దాడి చేసిన వారి నుంచి ప్రాణహాని ఉందని పోలీసులు తమకు న్యాయం చేయాలని కోరారు.

## తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్..ఉగ్ర సేనా రెడ్డి.





మన గళం అవుకు : తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి తాటిచెప్పిన మహా నాయకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అవుకు మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి బుధవారం అన్నారు. అవుకు పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలు మేరకు మండల టిడిపి అధ్యక్షుడు ఉగ్ర సేనా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి ఘనంగా జయంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉగ్ర సేనా రెడ్డి మాట్లాడుతూ అన్న అనుపదంకు నిలువెత్తు రూపం ఎన్టీఆర్ అని . బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని ప్రవేశపెట్టి కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ్ నాయక్, దంతెల రమణ, ఇంకా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలి.

**– పొగాకు కంపెనీ లను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**





మన గళం,కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో రైతులు పండించిన పొగాకు ను తక్షణమే కొనుగోలు చేయాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య పొగాకు కంపెనీ లను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి,వ్యవసాయ శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పొగాకును తక్షణమే కొనుగోలు చేయాలని పొగాకు కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు, రైతు పండించిన పొగాకు వర్షాల కారణంగా తడిస్తే పొగాకు క్వాలిటీ తగ్గుతుందని కావున తక్షణమే పొగాకు కొనుగోలు చేసి రైతులకు సహకరించాలని జాయింట్ కలెక్టర్ పొగాకు కంపెనీల ప్రతినిధులకు తెలియజేశారు, (సిరి పొగాకు) కు సంబంధించి కొనుగోలు కేంద్రాన్ని ఎక్కువ పంట పండించిన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి పొగాకు కొనుగోలు చేయాలనిజీపిఐ కంపెనీ ని ఆదేశించారు. బీడి పొగాకు , నాటురకం పొగాకు ను కూడా పూర్తిగా కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని ఐటిసి జిపిఐ విఎస్టి అలియన్స్ పిటిపి లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ విషయం పై పొగాకు కంపెనీ ప్రతినిధులు రైతుల వద్ద నుండి పొగాకును కొనుగోలు చేసిన తక్షణమే రైతు నుండి పొగాకును కంపెనీలకు తరలించుకోవాలని కంపెనీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి,సహాయ వ్యవసాయ సంచాలకులు సాలు రెడ్డి, కర్నూలు డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, వివిధ పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు

## సున్నిపెంట లో నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు.

మనగలం: ఘనంగా నిర్వహించిన పార్టీ నాయకులు కార్యకర్తలు. శ్రీశైలం ప్రాజెక్ట్/సున్నిపెంట బీసున్నిపెంట లో తెదేపా పార్టీ నాయకులు ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా వెస్టన్ కాలనీలో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన శ్రీశైలం మండల అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేళ్ల సురేష్, సున్నిపెంట గ్రామ కమిటీ అధ్యక్షుడు సుభాన్ (కాంట్రాక్టర్), క్లస్టర్లు కురుకుంద ఉమామహేశ్వరరావు, రమణ, యూనిట్ ఇన్చార్జులు గాదం.మల్లేష్, వి.రమణ లు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహంతుల్లా (టిడిపి సీనియర్ నాయకులు),అడుసుమల్లి సుబ్బారావు, గుండయ్య, మైలా శీను, జావిద్, సుబ్బారెడ్డి, నాగేశ్వరావు (రూపాస్), శ్రీను( బైరెడ్డి), రమణ, చిన్నబాబు, రాజు, అంజి, యల్లా స్వామి, మహిళలు ముంతాజ్, జానబి, బూబమ్మ, పోలమ్మ, శివమ్మ, బుజ్జి, దుర్గ, శారదమ్మ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## ఇళ్ల స్థలాల కోసం జూన్ 2 న సీపీఐ ఆద్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు జయప్రదం చేయండ




మన గళం,కర్నూలు సిటి : పేద ప్రజలకు పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, గృహ నిర్మాణానికి 5 లక్షలు మంజూరుచేయాలని కోరుతూ జూన్ 2 తేదీ సీపీఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అన్ని మండల కేంద్రాల్లో ధర్నాను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య లు పిలుపు నిచ్చారు. బుధవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు ఆందోళనకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని, రైతులకు పెట్టుబడుల క్రింద ఇస్తామన్న 20 వేల రూపాయలు వెంటనే రైతుల ఖతాలో జమచేయాలన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు ఎరువులు, విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. సీపీఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో జూన్ 2 తేదీ ఎమ్మార్వో కార్యాలయాల ముందు జరిగే ఆందోళనలో అధిక సంఖ్యలో ప్రజలు , సిపిఐ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాథం, సీపీఐ నగర సహాయ కార్యదర్శులు మహేష్, డి శ్రీనివాసరావు నగర కార్యవర్గ సభ్యులు గిడ్డమ్మ, సోమన్న, నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, జిల్లా సహాయ కార్యదర్శి శరత్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కోసం జూన్ 2న సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చిన సిపిఐ

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక సిఐటియు ఆఫీసులో నేడు స్థానిక పార్టీ కార్యాలయం లో జూన్ రెండో తారీఖున ,ఇండ్లు, ఇళ్ల స్థలాలకు సంబంధించిన జరిగే,ధర్నా వాల్పోస్టర్లను, సిపిఐ మండల కార్యదర్శి బి రాజు ,ఏఐటీయూసీ మండల కార్యదర్శి మద్దూరు చిన్న రాముడు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.మాధవ్ స్వామి, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎం మధులు పార్టీ, ప్రజాసంఘాల కార్యకర్తలతో కలిసి ధర్నా పోస్టర్లను విడుదల చేశారు ఈ ధర్నా స్థానిక మండల తహసిల్దార్ కార్యాలయం నందు జరుగునని వారు తెలియజేశారు ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించకపోతే ధర్నా చేస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి నాయకులు ,బి కృష్ణ హెచ్చరించారు గత ఎన్నో సంవత్సరాలుగా, నిరుపేదల ఇండ్ల స్థలాల కొరకు ,ఇండ్ల నిర్మాణం కొరకు ,అనేక ప్రజా సమస్యల కొరకు, సిపిఐ పార్టీ పోరాటాలు కొనసాగిస్తూనే ఉందని వారు తెలిపారు. గడిచిన ప్రభుత్వాలు ఎవరు కూడా పేదలకు ,ఇళ్ల స్థలాల విషయంలో ఇండ్ల నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేశారని వారన్నారు .ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత తాను సూపర్ సిక్స్ పథకాలలో పేదలకు గ్రామీణ ప్రాంతంలో ,మూడు సెంట్లు ,పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు, ఇళ్ళ స్థలాలు ఇస్తామని ఇండ్లు నిర్మించుకోవడానికి తమ ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తుందని ప్రజలకు హామీలు ఇచ్చారు. హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం కాలం అవుతున్నా ,ఇండ్లు, ఇండ్ల స్థలాల విషయంలో ఇస్తామని ప్రకటిస్తున్నారు తప్ప, ఆచరణలోకి తీసుకురావడం లేదని వారు అన్నారు. అందుకోసమే తాము రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా, జిల్లాల వ్యాప్తంగా, అన్ని మండల కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు జూన్ రెండవ తారీఖున నిర్వహిస్తున్నామని వారు తెలిపారు .జూన్ రెండవ తేదీన జరిగే ధర్నా కార్యక్రమానికి ప్రజలు, పార్టీ ప్రజా సంఘాలు, కార్యకర్తలు ,పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, చేనేత సంఘం నాయకులు మా భాష ,హమాలీ కార్మికులు వెంకటేశులు, బజారి, సుంకన్న ,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా..



మన గళం, మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుండ్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

# ఆరోగ్యానికి ఔషధ నిధి చెన్నంగి.. తింటే చెప్పలేనన్నీ లాభాలు..




మన గళం, వర్షంకాలం అంటేనే సీజనల్ వ్యాధుల భయం పట్టుకుంటుంది. వానలతో పాటుగానే ఈ సీజన్‌లో దోమలు, జ్వరాలు, జలుబు, దగ్గు, జ్వరం వంటి సమస్యలు తరచూ వెంటాడుతుంటాయి. అయితే, ఇలాంటి సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టేందుకు మన ప్రకృతి ప్రసాదించిన అద్భుతమైన ఔషధ మూలికా మొక్కలు అనేకం ఉన్నాయి. అందులో చెన్నంగి ఒకటి. దీనినే కసివింద అని అంటారు. ఈ మొక్కలోని ప్రతి భాగంగా ఆరోగ్యానికి ఔషధంగా పనిచేస్తుంని ఆయుర్వేద ఆరోగ్యనిపుణులు చెబుతున్నారు. చెన్నంగి.. దీన్నే కసివింద అని కూడా అంటారు..చెన్నంగి ఆకులతో పచ్చడి చేసుకుని తింటే..నోటికి రుచిస్తుంది. జ్వరంతో నోటి రుచి కోల్పోయిన వారికి ఈ చట్నీ తిరిగి రుచి తెలిసేలా చేస్తుంది. ఎన్నో ఔషధ గుణాలను కలిగిన చెన్నంగిలో చిన్న కసివింద, పెద్ద కసివింద అని రెండు రకాల చెట్లు ఉంటాయి. దీనిని చిన్న చెన్నంగి, పెద్ద చెన్నంగి అని కూడా పిలుస్తారు. చిన్న చెన్నంగిని ఉపయోగించి కడుపులో ఉండే వ్యర్థాలను బయటకు పంపించవచ్చని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. కసివింద చెట్టు రసం చేదుగా ఉండి వేడిని కలిగిస్తుంది. దీనిలోని గుణాలు వాతాన్ని, విషాన్ని హరించే శక్తి ఈ కసివింద చెట్టుకు ఉంది. గాయాలను, వ్రణాలను, చర్మ రోగాలను నయం చేయడంలో ఈ మొక్క ఎంతగానో ఉపయోగపడుతుంది. కసివింద చెట్టు ఆకులను వెన్నతో నూరి చచ్చుబడిన పక్షవాత భాగాలపైన ప్రతిరోజూ మర్దనా చేయడం వల్ల అవి పూర్వ స్థితికి చేరుకుంటాయి. కసివింద ఆకులను, వేరు బెరడును ఎండబెట్టి పొడిలా చేసుకుని తేనెను కలిపి లేపనంగా రాసుకోవడం వల్ల అనేక రకాల చర్మ వ్యాధులు, గాయాలు, వ్రణాలు తగ్గుతాయి. ఈ మొక్క పువ్వులను దంచి వస్త్రంలో వేసి రసాన్ని తీయాలి. ఈ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల పరిమాణంలో కంటిలో వేసుకుంటూ ఉంటే ఏడు రోజులల్లో రేచీకటి తగ్గుతుంది. కసివింద గింజలను దోరగా వేయించి పొడి చేసుకుని తగినన్ని పాలు, కండచక్కెర కలిపి కాఫీ లా తాగుతూ మూత్ర సంబంధిత రోగాలు తగ్గుతాయి. రక్తం కూడా శుద్ధి అవుతుంది. శరీరానికి ఏదైనా గాయం అయినప్పుడు ఆగకుండా రక్తం కారుతూ ఉంటే, ఈ చెట్టు ఆకులను దంచి కట్టుగా కట్టడం వల్ల గాయాల నుండి రక్తం కారడం తగ్గుతుంది. ఇలా కసివింద చెట్టుతో మనం బోలెడు ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ మొక్క ఎక్కడ కనిపించినా వదలకుండా ఇంటికి తెచ్చుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# పాస్తా వేడిగా కాదు.. ఫ్రిజ్‌లో ఉంచి 6-7 గంటల తర్వాత తిన్నారంటే..!

మన గళం, పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాను వేడిగా కాకుండా చల్లగా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటి? మనకు తెలియదుగానీ.. కొన్ని ఆహారాలు శరీరంపై ప్రతికూల ప్రభావాలను చూపుతాయి. కానీ రోజువారీ జీవనంలో అన్నింటినీ కలిపేసి భోజనంలో వినియోగిస్తుంటాం. అందుకే ప్రతిరోజూ అల్పాహారం నుండి రాత్రి భోజనం వరకు ప్రతిదీ జాగ్రత్త తీసుకోవాలి. బెంగళూరు లాంటి నగరాల్లో అల్పాహారంగా పాస్తా తినడం సాధారణం. ఎందుకంటే ఉదయం జాబ్‌కి వెళ్లడం, పిల్లలను త్వరగా పాఠశాలకు పంపడం వంటి పనుల నుంచి టైమ్ సేవ్ చేయడానికి తక్షణ స్నాక్‌గా కూడా ఇది పని చేస్తుంది. పాస్తా అనేది కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఆహారం. దీనిని పిండి, వెన్న, జున్నుతో తయారు చేస్తారు. బరువు తగ్గే వారికి, మధుమేహ వ్యాధిగ్రస్తులకు దీనిని తీసుకోకపోవడమే మంచిది. నిజానికి పాస్తా ఆరోగ్యానికి మంచిదా? కాదా? ఇది ఆరోగ్యానికి ఎలా ఉపయోగపడుతుంది? పాస్తాలోని గ్లైసెమిక్ కంటెంట్ డయాబెటిస్, బరువు పెరిగే ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ మీరు దీనిని ఉడికించి, చల్లబడిన తర్వాత రిఫ్రిజిరేటర్‌లో ఉంచి ఆ తర్వాత తీసుకుంటే మాత్రం ఆరోగ్యంపై దీని ప్రభావం అంతగా ఉండదు. పాస్తాను ఉడికించి కనీసం 7-8 గంటలు చల్లబరచడం వల్ల అది చాలా ఆరోగ్యకరమైనదిగా మారుతుది. మొత్తం ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మంచిది. పాస్తాను కనీసం 7-8 గంటలు చల్లబరచడం ద్వారా, దానిలోని రెసిస్టెంట్ స్టార్చ్ జీర్ణం కావడం సులభం అవుతుంది. వంటకం మొత్తం కేలరీల సంఖ్యను 30-50% తగ్గిస్తుంది. ఇది ఫైబర్ కంటెంట్‌ను కూడా పెంచుతుంది. ఇది డయాబెటిస్‌తో బాధపడేవారికి, బరువు తగ్గడానికి మంచిదని నిపుణులు అంటున్నారు. ఇది చిన్న ప్రేగులలో పిండి పదార్ధం చక్కెరగా విచ్ఛిన్నం కాకుండా నిరోధిస్తుంది. దీంతో ఇది నేరుగా పెద్ద ప్రేగులోకి కదులుతుంది. ఇది పేగులోని మంచి బ్యాక్టీరియాను షార్ట్-చైన్ ఫ్యాటీ యాసిడ్స్ ఉత్పత్తి చేయడానికి మరింత ప్రేరేపిస్తుంది. ఇది మొత్తం ప్రేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇది వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఉడికించిన పాస్తాను చల్లబరిచి తీసుకోవడం వల్ల తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటుంది. దీని వలన ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు సులభంగా జీర్ణమవుతాయి. భోజనం తర్వాత రక్తంలో గ్లూకోజ్ స్థాయిలపై ప్రభావాన్ని తగ్గిస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరిచి, బయోటిక్‌గా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది ఊబకాయం, జీవక్రియ సిండ్రోమ్, గట్ ఆరోగ్యాన్ని నివారించడంలోనూ సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

# పైల్స్ సమస్యతో ఇబ్బందిపడుతున్నారా..?




మన గళం, ప్రస్తుత రోజుల్లో చాలా మంది పైల్స్ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఇది పెద్దవాళ్లలో గానీ, చిన్నపిల్లల్లో గానీ రావచ్చు. చాలా మంది పైల్స్ వల్ల మల విసర్జన చేసేటప్పుడు ఇబ్బంది పడతారు. కొందరు ఈ సమస్య తీవ్రమైనప్పుడు ఆపరేషన్ కూడా చేయించుకోవాల్సి వస్తుంది. కానీ కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే ఆపరేషన్ లేకుండానే ఈ సమస్య నుంచి సులభంగా బయటపడవచ్చు. మనం ఎక్కువసేపు కూర్చుంటే కడుపు సరిగ్గా పని చేయదు. దాని వల్ల మలద్వారం దగ్గర రక్తం తిరగడం తగ్గి పైల్స్, చర్మ సమస్యలు మొదలవుతయ్. ఇంకా కారం ఎక్కువగా తినడం వల్ల కూడా పైల్స్ వచ్చే అవకాశం ఎక్కువ. అలాంటి తిండి వల్ల కడుపులో వేడి పెరిగి ఈ సమస్య ఇంకా ఎక్కువైతుంది. పైల్స్ సమస్యకు ఇంటి చిట్కాలు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం ఖాళీ కడుపుతో పచ్చి పాలలో నిమ్మరసం కలిపి తాగడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. పాలు ఎక్కువగా కాకుండా తగిన మోతాదులో మాత్రమే నిమ్మరసంతో కలిపి తాగాలి. ఈ పద్ధతి పైల్స్ వల్ల కలిగే మంట, అసౌకర్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. బొప్పాయి పండును ఎక్కువగా తినడం పైల్స్ సమస్యకు మంచిది. బొప్పాయిలో పైపెన్, యాంటీబాక్టీరియల్, యాంటీ ఫంగల్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి పైల్స్, మూలవ్యాధి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతాయి. ఆహారంలో ఫైబర్ ఎక్కువగా ఉండేలా చూసుకోవాలి. కూరగాయలు, గింజలు, పండ్లు ఎక్కువగా తినడం వల్ల కడుపు మంచిగా పని చేస్తుంది. పీచు వల్ల మల విసర్జన సాఫీగా జరుగుతుంది. మీరు స్వీట్ కార్న్ ను చాట్ గా లేదా ఇతర రూపాల్లో తినవచ్చు. ఇది కడుపుకు మంచిది. రుచికరంగా కూడా ఉంటుంది. ఇది పైల్స్ కి మంచి ఉపశమనాన్ని ఇస్తుంది. పైల్స్ ఉన్నవారు చక్కెరను ఎక్కువగా తీసుకోకూడదు. అలాగే ఎక్కువ నూనె, మసాలాలు కూడా వాడటం తగ్గించాలి. ఈ అలవాట్లను రెండు నుంచి మూడు నెలల పాటు పాటిస్తే సమస్య తగ్గుముఖం పట్టడం స్పష్టంగా కనిపిస్తుంది. ఇలాంటి చిన్న ఇంటి చిట్కాలు, సరైన ఆహారం, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆపరేషన్ లేకుండానే సులభంగా పైల్స్ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు.

# తొక్కే కదా అని తీసిపారేయకండి..



మన గళం, దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అనవసరంగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కివి తొక్క శరీరంలో ఇన్సులిన్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, వాపు కూడా తగ్గుతుంది. కివీ పండు తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా పనిచేస్తుంది. కివీ ఫ్రూట్స్.. వీటినే చైనీస్ గూస్బెర్రీస్ అని కూడా అంటారు..ఈ పండు పోషకాల గని.. కివీలో విటమిన్లు-సా, జు, ఇ, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం, కాపర్, ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 సమృద్ధిగా నిండివున్నాయి. ఇది శరీరంలో కణజాల పెరుగుదల, మరమ్మత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. కివీలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఈ అద్భుతమైన పండు ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే, కేవలం పండు మాత్రమే కాదు..కివీ తొక్కలు కూడా బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. కివి తొక్కలో పాలీఫెనాల్స్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది కొవ్వును కరిగించడానికి పనిచేస్తుంది. దీంతో ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంటుంది. అనవసరంగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గే అవకాశం ఉంటుంది. కివి తొక్క శరీరంలో ఇన్సులిన్‌ను కూడా సమతుల్యం చేస్తుంది. కడుపు ఉబ్బరం, వాపు కూడా తగ్గుతుంది. కివీ పండు తొక్కలో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేస్తాయి. ఇది శరీరాన్ని నిర్విషీకరణ చేయడానికి కూడా పనిచేస్తుంది. అయితే, కివి తొక్కను ఉపయోగించే ముందు పండును శుభ్రంగా కడగాలని నిపుణులు చెబుతున్నారు. ఆ తర్వాత దాన్ని జ్యూస్‌లా చేసుకుని తీసుకోవచ్చునని అంటున్నారు. లేదంటే తొక్కను ఎండబెట్టి మెత్తగా చేసుకుని కూడా ఉపయోగించవచ్చు అంటున్నారు నిపుణులు

## వికసించిన...మే..పుష్పాలు



(మన గళం,కర్నూలు నరసింహారెడ్డి నగర్) : అరుదైన.. పుష్పాలు.. వికసించాయి. సర్వసాధారణంగా.. అంటే... ఏడాదిలో.. ఇతరత్రా మాసాల్లో... ఎప్పుడూ పూయని పుష్పాలు...వికసించాయి. ప్రతి ఏటా మే నెలలో పూసే ఈ మే పుష్పాలు ...నగరంలోని స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని నరసింహారెడ్డి నగర్లో పూశాయి. ఎన్.ఆర్.నగర్ లో కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్ పర్సన్ నగరూరు శమంతకమణి నివాసంలోని పూల కుండీల్లో రెండు పుష్పాలు పూశాయి. అరుదైన ఈ పుష్పాలు వికసించడంతో స్థానికులు ఆసక్తిగా..తిలకించారు.

# క్రికెట్‌లో అనూహ్య ఘటన..




మన గళం, సాధారణంగా క్రికెట్‌లో విచిత్రాలు జరుగుతుంటాయి. కొన్నిసార్లు ఎవరూ ఊహించని విధంగా కొన్ని జట్లు భారీ స్కోర్ సాధిస్తే.. మరోవైపు కొన్ని జట్లు అత్యల్ప స్కోర్‌కి పరిమితమవుతుంటాయి. అయితే ఇలాంటి మ్యాచ్‌ని మాత్రం మీరు గతంలో ఎక్కడ చూసి ఉండరు. 427 పరుగుల లక్ష్య చేధనలో ఓ జట్టు కేవలం 2 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయింది. ఇంగ్లండ్ మిడిలెసెక్స్ కౌంటీ లీగ్‌లో ఈ వింత చోటు చేసుకుంది. ఈ లీగ్‌లో మూడో టైర్ డివిజన్‌లో సోమవారం నార్త్ లండన్ సిసి 3తీస శ×కి, రిచ్‌మండ్ సిసి 4ష్ర శ× మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ సీసీ నిర్ణీత 45 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 426 పరుగుల భారీ స్కోర్ సాధించింది. నార్త్ లండన్ బ్యాటింగ్‌లో డాన్ సిమ్మన్స్ (140) శతకం సాధించాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌కి దిగిన రిచ్‌మండ్ సిసి ఆరంభం నుంచే వికెట్లు కోల్పోతూ వచ్చింది. పరుగులు చేయకుండానే బ్యాటర్లు ఒకరి తర్వాత మరొకరు పెవిలియన్ బాటపట్టారు. దీంతో రిచ్‌మండ్ 5.4 ఓవర్లలో 2 పరుగులకే ఆలౌటైంది. నార్త్ లండన్ బౌలింగ్‌లో మాథ్యూ రాన్సన్ 5 వికెట్ల పడగొట్టగా.. థామస్ పాటన్ 3 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థులకు చుక్కలు చూపించారు. రిచ్‌మండ్ బ్యాటర్లలో 9 మంది డకౌట్ అయ్యారు. చివరి బ్యాటర్ విక్రమ్ మంగళూరు బ్యాటింగ్‌కి రాలేదు. దీంతో రిచ్‌మండ్ 2 పరుగులకే ఆలౌట్ అయింది. అందులో ఒకటి వైడ్ కావడం గమనార్హం. దీంతో నార్త్ లండన్ 424 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. కాగా, ఈ మ్యాచ్ ఫస్ట్ క్లాస్ క్రికెట్, లిస్ట్-ఎ క్రికెట్ కిందకు రానుందన ఈ చెత్త రికార్డును పరిగణలోకి తీసుకోలేదు.

# చిన్ననాటి కల నెరవేరింది!




మన గళం, భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మాన్ గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడంతో, అతని చిన్ననాటి కల నెరవేరింది. గిల్ గతంలోనూ కొన్ని టీ20, వైట్ బాల్ టోర్నీల్లో నాయకత్వం వహించి అనుభవాన్ని సంపాదించాడు. దీజజ× చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్, గిల్ వ్యూహాత్మకత, ప్రవర్తన ఆధారంగా ఎంపిక చేశామని వెల్లడించారు. ఈ టెస్ట్ సిరీస్ కోసం కరుణ్ నాయర్, సాయి సుదర్శన్, అర్ష్‌దీప్ లాంటి కొత్త ముఖాలు కూడా ఎంపికయ్యారు. భారత క్రికెట్ జట్టు టెస్ట్ ఫార్మాట్‌కు ఓ కీలక మలుపు తిన్నట్లు కనిపిస్తోంది. రోహిత్ శర్మ టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అనంతరం, అతని స్థానాన్ని భర్తీ చేసే నాయకుడిగా యువ ఆటగాడు శుభ్‌మాన్ గిల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి నూతన టెస్ట్ కెప్టెన్‌గా ప్రకటించింది. ఇంగ్లాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు గిల్ కెప్టెన్‌గా ఎంపికవ్వడమే కాదు, అతనికి రిషబ్ పంత్‌ను డిప్యూటీగా నియమించారు. ఈ సందర్భంగా శుభ్‌మాన్ గిల్ తన తొలి స్పందనను తెలియజేస్తూ, చిన్నతనంలో తనకు ఉండే కల నెరవేరిందని హర్షాతిరేకంతో తెలిపాడు. “చిన్న పిల్లవాడిగా నేను క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పుడు, ఒక రోజు భారతదేశానికి టెస్ట్ కెప్టెన్ అవ్వాలని కలగన్నాను. ఆ కల నెరవేరడం నాకు గొప్ప గౌరవం. ఇది ఒక పెద్ద బాధ్యత,” అని గిల్ దీజజ× విడుదల చేసిన వీడియోలో ఉద్వేగభరితంగా చెప్పాడు. గత రెండు సంవత్సరాల్లో గిల్ ఆటతీరు గణనీయంగా మెరుగుపడినప్పటికీ, ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలపై దీజజ× చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ, “మేము గత సంవత్సరం నాటి నుంచే గిల్ ఆటను పరిశీలిస్తున్నాం. డ్రెస్సింగ్ రూమ్ నుండి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌తో పాటు అతని ప్రవర్తన, వ్యూహాత్మకత ఇవన్నీ కలిపి అతన్ని నాయకత్వానికి సరైన ఎంపికగా నిలబెట్టాయి. అతను చిన్న వయస్సులోనే అభివృద్ధి చెందాడు. కెప్టెన్‌గా ఒక లేదా రెండు టూర్ల కోసమే కాదు, దీర్ఘకాలికంగా మద్దతివ్వడానికి ఇది సరైన సమయం” అని తెలిపారు. గిల్ గతంలోనూ నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. 2024లో జింబాబ్వేలో టీ20 సిరీస్‌ను 4-1తో గెలిపించాడు. అంతేగాక, దుబాయ్‌లో 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన భారత జట్టులో వైట్-బాల్ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ అనుభవం అతనికి టెస్ట్ కెప్టెన్‌గా మారడంలో ఉపయోగపడుతుందని సెలక్షన్ కమిటీ భావిస్తోంది. గిల్ ఇప్పటివరకు 32 టెస్టులు ఆడి, 35.1 సగటుతో 1893 పరుగులు చేశాడు. ఐదు సెంచరీలు, ఏడు అర్ధ సెంచరీలతో పాటు, అతను ఓపెనర్‌గా, నంబర్ 3 స్థానంలో తనను నిరూపించుకున్నాడు. ఇక గిల్ ఐపీఎల్‌లోనూ తన నాయకత్వ నైపుణ్యాన్ని రుజువు చేశాడు. ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న గిల్ 2025 సీజన్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న జట్టును ప్లేఆఫ్స్‌కు తీసుకెళ్లే దిశగా పయనిస్తున్నాడు. అతని సహచరులు, కోచింగ్ సిబ్బంది గిల్ విశ్లేషణ సామర్థ్యాన్ని, ప్రశాంతతను, స్పష్టమైన వ్యూహాన్ని గమనించి ప్రశంసలు కురిపిస్తున్నారు.

# చెప్పి మరీ కొట్టిన పంజాబ్ కింగ్స్!



మన గళం: ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ అద్భుత ప్రదర్శనతో అగ్రస్థానాన్ని సాధించింది. శశాంక్ సింగ్, టోర్నమెంట్ ప్రారంభంలోనే పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్ లు పూర్తి చేసే సరికి టాప్‌లో ఉంటుందని ధీమాగా చెప్పాడు. అతని ధైర్యమైన ఊహాగానం ఇప్పుడు వైరల్‌గా మారింది. ఐపీఎల్ 2025లో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌పై పంజాబ్ కింగ్స్ ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో పంజాబ్ కింగ్స్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకొని.. క్వాలిఫైయర్ 1 ఆడేందుకు రెడీ అయిపోయింది. వారితో క్వాలిఫైయర్ 1లో పోటీ పడే టీమ్ గుజరాత్ టైటాన్సా? లేక రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరా? అనేది.. మంగళవారం జరిగే ఆర్సీబీ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే మ్యాచ్‌తో తేలిపోనుంది. ఆర్సీబీ గెలిస్తే.. క్వాలిఫైయర్ 1లో పంజాబ్‌తో తలపనుంది. ఒక వేళ లక్నో గెలిస్తే.. ఆర్సీబీ ఎలిమినేటర్‌లో ముంబైతో ఆడనుంది. కాగా.. పంజాబ్ కింగ్స్ దాదాపు 11 ఏళ్ల తర్వాత ప్లే ఆఫ్స్‌కు వెళ్లింది. అది కూడా టాప్ 2లో లీగ్ మ్యాచ్‌లు ఫినిష్ చేసి.. క్వాలిఫైయర్ 1 ఆడనుంది. పంజాబ్ కింగ్స్ ఇలాంటి ప్రదర్శన కనబరుస్తుందని టోర్నీ ఆరంభంలో ఎవరు ఊహించి ఉండరు. కానీ, ఓ ప్లేయర్ మాత్రం చాలా కాన్ఫిడెంట్‌గా చెప్పాడు. పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి అయ్యేసరికి టేబుల్ టాపర్‌గా ఉంటుందని. అతను చెప్పినట్లు.. ఇప్పుడు పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి చేసుకొని పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచి.. క్వాలిఫైయర్ 1లో తలపడేందుకు రెడీ అయిపోయింది. మరి పంజాబ్ కింగ్స్ కచ్చితంగా టాప్ 2లోనే ఉంటుందని చెప్పిన ఆ ప్లేయర్ మరెవరో కాదు.. ఆ జట్టు పొరపాటును వేలంలో కొనుగోలు చేసిన శశాంక్ సింగ్. గత ఐపీఎల్ సీజన్‌లో శశాంక్ అద్భుత ప్రదర్శన కనబర్చారు. దీంతో అతన్ని ఐపీఎల్ 2025 కోసం కూడా పంజాబ్ కింగ్స్ రిటెన్ చేసుకుంది. ఈ ఏడాది కూడా అతని మంచి ఇన్నింగ్స్‌లు ఆడాడు. అలాగే ఆ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్‌గా రావడం కూడా పంజాబ్‌కు బాగా కలిసి వచ్చింది. అయితే.. మార్చ్ 17న ప్రముఖ యూట్యూబర్ శుభంకర్ మిశ్రాతో పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. శశాంక్ చాలా నమ్మకంగా పంజాబ్ కింగ్స్ 14 మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న తర్వాత నంబర్ వన్ స్థానంలో ఉంటుందని చెప్పాడు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310